# ప్రజాజ్యోతి

ఖమ్మం

ఆదివారం 14-4-2024 పేజీలు : 6







# ఎన్డీఏ పాలనలో ప్రమాదకర స్థాయికి దేశం

**- ఓటమి భయంతోనే ఈడీ, సీబీఐ దాడులు**

**- సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

**ఖమ్మం ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి**

గత పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్డీఏ కూటమిని గద్దె దించడమే ప్రధాన ఎజెండాగా పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ (ఎం), ఇండియా కూటమి ముందుకెళ్తుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. దేశాన్ని ప్రమాదకర స్థాయికి మోదీ ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు. ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశ రాజ్య స్వభావమే పూర్తిగా మారిపోతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఓ ప్రధాన భూమికను నిర్వహించాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించిందన్నారు. మోడీ, కార్పొరేట్‌శక్తులు, వారి అనుకూల మీడియా దేశంలో కృత్రిమ వాతావరణాన్ని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు మాట్లాడారు. బీజేపీకి 370, ఎన్డీఏకు 400కు పైగానే సీట్లు వస్తాయని అనుకూల కార్పొరేట్ మీడియా. సంస్థలు సర్వేలు చేసినట్లు ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తమ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అంతర్జాతీయ మీడియా సంస్థల ద్వారా బీజేపీ ప్రచారం చేయిస్తుందన్నారు. గోబెల్స్ ప్రచారం తప్ప ఇందులో వాస్తవం లేదన్నారు. ఊదరకొట్టి లేనిది ఉన్నట్టు ప్రచారం చేయిస్తే ఈ దుష్ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఓట్లు వేస్తారనే ఆశతో బీజేపీ ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. గెలుస్తామని ఇంత గట్టి విశ్వాసం ఉంటే ప్రతిపక్ష రాజకీయ పార్టీల ప్రముఖులు, ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, హేమంత్ సోరైన్ లాంటివారిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఎక్కడన్నా ఎవరన్నా బీజేపీకి ప్రమాదకరంగా ఉన్నారంటే ఈడీ వెళ్లి దాడులు చేస్తుందన్నారు. రాజకీయంగా వీరు తమకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ప్రజలు ఓట్లు వేయరనే భయంతోనే బీజేపీ ఎన్నికల ముందు ఈ అరెస్టులు చేయిస్తుందన్నారు. మాట వరసకు అవినీతిపరులనుకున్నా ఎన్నికలయ్యాక అరెస్టు చేయొచ్చు కదా? అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ(ఎం) తరఫున పోటీ చేస్తున్న కేరళ రాష్ట్ర ఆర్థికమంత్రి థామస్ ఐజాక్ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆర్బీఐ అనుమతితో విదేశాల నుంచి రూ. 6వేల కోట్ల మసాల బాండ్లు సేకరించి, విక్రయించారని విచారణ నిమిత్తం రావాల్సిందిగా ఈడీ నోటీసులు ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఐజాక్ కోర్టుకు వెళ్లడంతో ఎన్నికల తర్వాత విచారణ చేసుకోవచ్చుగా..? అని కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. పార్టీ ఖాతాల లెక్కలు చెప్పలేదని 'ఫెనాల్టీల మీద ఫెనాల్టీలు 2014 సంవత్సరం నుంచి వేసి కాంగ్రెస్ రూ. 1700 కోట్లు, కేరళలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామశాఖ అకౌంట్లో రూ.కోటి ఉంటే వాటిని లెక్కల్లో చూపలేదని ఫెనాల్టీగా రూ.16 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. దీనిపైనా కోర్టు స్టే ఇచ్చింద న్నారు.అభద్రతా భావంలో ఎన్టీఏబీజేపీ, ఎన్టీఏ పూర్తి అభద్రతా భావంలో పడిపోయి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతిపక్ష పార్టీల నేతలపై కేసులు పెడుతూ.. భయభ్రాంతులకు గురిచేస్తూ పార్టీ మారేలా బీజేపీ ఒత్తిడి చేస్తుందన్నారు. సీట్లు, ఓట్లు వచ్చేటట్టయితే ఇతర పార్టీల నేతలను మార్చించటం ఎందుకని? ప్రశ్నించారు. బీజేపీ, ఎన్టీ ఓ వాషింగ్ మిషన్ అయిపోయిందని, మురికి గుడ్డలు ఎక్కడెక్కడుంటే వాటిని తెచ్చుకుంటుందన్నారు. లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ ఎంపీ శ్రీనివాసులరెడ్డినిటీడీపీలో చేర్చుకుని ఎన్టీఏ కూటమి తరఫున టిక్కెట్ ఇవ్వడాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. అవినీతి పరులను పోగు చేసి బీజేపీ గెలవాలని చూస్తుందని కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఈ దేశంలో ఎన్నికల బాండ్లు తీసుకోని ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. నీతినిజాయితీ గురించి మాట్లాడే బీజేపీ ఎన్నికల బాండ్లు అత్యధికంగా తీసుకుందన్నారు. క్విడ్‌క్రో పద్ధతిలో ఎన్నికల బాండ్లు వస్తున్నాయని, ప్రపంచంలోనే అత్యంత అవినీతికి నిదర్శనం ఈ బాండ్లని సీపీఐ(ఎం) కోర్టులో కేసు వేసిందన్నారు. దానితోనే ఎన్నికల బాండ్లు చెల్లవని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇన్ని అవినీతికరచర్యలు చేసిన బీజేపీ అవినీతి గురించి మాట్లాడే హక్కు కోల్పోయిందన్నారు. అధికారం, ప్రతిపక్షంలో ఎవరుంటారనేది తమకు ముఖ్యం కాదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలని, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిటిష్‌వారి కాలం కంటే ఇప్పుడు భారతదేశంలో అసమానతలు ఎక్కువయ్యాయని ఫ్రాన్స్‌కు చెందిన ఓ సంస్థ తేల్చిందన్నారు. దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలని, ప్రజలు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని రాఘవులు పిలుపునిచ్చారు. ఈ సమావే శంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, వై.విక్రమ్, కళ్యాణం వెంకటే శ్వర్లు, చింతలచెర్వు కోటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అహర్నిశల కృషి చేస్తా

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**



**ముదిగొండ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)**

మే 13న జరిగే లోక్సభ ఎన్నికల్లో మరొకసారి జిల్లా ప్రజలు నన్ను గెలిపిస్తే జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శనివారం ముదిగొండ నవతేజ ఫంక్షన్ హాల్ లో ఎంపిపి సామినేని హరిప్రసాద్ అధ్యక్షతన పార్టీ ముఖ్యకార్యకర్తలు విస్తృత సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖమ్మం టూ, సూర్యాపేట రోడ్డు,కోదాడ టు కొరవి నేషనల్ హైవే రహదారి మార్గంలో రైతుల సౌకర్యార్థం అండర్ పాసులు మంజూరు చేయించానన్నారు. జిల్లాలో అనేకమైన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు అందించమన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం బాటలు వేసిందన్నారు. అన్ని రంగాల ప్రజానీకానికి సంక్షేమాన్ని అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనన్నారు. మాజీ ఎమ్మెల్సీ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రైతు రుణమాఫీ, అమలు చేయలేదన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి,లింగాల కమల్ రాజు,పార్టీ మండల అధ్యక్షకార్యదర్శి వాచేపల్లి లక్ష్మారెడ్డి,గడ్డం వెంకట్ గౌడ్,నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్,బంక మల్లయ్య,బత్తుల వీరారెడ్డి,పచ్చా సీతారామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన జడ్పిటిసి మాలోత్ ప్రియాంక



**ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి**

ఈరోజు రఘునాథపాలెం మండలం జడ్పిటిసి మాలోత్ ప్రియాంక బి.ఆర్.ఎస్ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్,నగర పార్టీ అధ్యక్షులు జావేద్, సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వర్ రావు, కార్పొరేటర్లు మల్లీదు జగన్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు సైదులు, దిరిశాల చిన్న వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# భార్యను గొడ్డలి, వేట కొడవలితో నరికిన భర్త

**- అర్ధరాత్రి 12గంటల మధ్యలో ఘటన**

**- నిందితుడిని అదుపులో తీసుకున్న పోలీసులు - బసవపురంలో చోటుచేసుకున్న పరిస్థితి**



**చింతకాని,ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి**
కట్టుకున్న భార్యను గొడ్డలి వేట కొడవలతో అతికిరాతకంగా నరికి దాడి చేసిన ఘటన చింతకాని మండల పరిధిలో బస్వాపురం గ్రామంలో చోటుచేసు కుంది వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా చింతకాని మండలం బసవపురం గ్రామంలో రసపుత్ర ముత్తారావు కులం ఎరుకల లారీ డ్రైవర్ అనే వ్యక్తి అతని భార్య ముత్తారపు లలిత 32 సంవత్సరాలు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది అన్న అనుమానంతో శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో గొడ్డలి వేటకొండలతో అతి కిరాతకంగ దాడి చేయడంతో పరిస్థితి విషమంగా మారింది దీంతో భయంతో వారి కులస్తులకు చెందిన కొందరికి ముత్తారావు అనే వ్యక్తి సమాచారమిచడు వాళ్లు కులం వారు వచ్చి 108 కి ఫోన్ చేసి లలితను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడినుండి పరిస్థితి విషమంగా ఉండటంలో ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేస్తే అక్కడ కోమాలో ఉన్నది హైదరాబాద్ వెళ్లాల్సిందే అని వైద్యులు తెలిసి చెప్పడంతో ఆర్థిక స్తోమత లేని వారి కుటుంబీకులు ఉక్కిరిబిక్కిలా డుతూ అదే ఆసుపత్రిలో చికిత్స చేయమని వైద్యులను కోరుకుంటున్నారు లలిత బంధువులు తెలిపిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రసపుత్ర ముత్తారావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల మీరా తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన

**ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి ప్రత్యేక పూజలు**





**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి :**
మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రి పొంగులేటి కి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రదర్శనగా వెళ్లి శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ పూజారి బానోత్ నాగ్య సాదు నాయక్, బానోత్ సిమ్లా నాయక్, ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి, పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, ఎంపీపీ మంగీలాల్, జడ్పిటిసి బెల్లం శ్రీను, మందడి ఇజ్రాయిల్, పోట్ల కిరణ్, ఇస్లావత్ రవి, మద్దినేని మధు, తాటికొండ కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల, రిటైర్డ్ టీచర్ మక్తల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, సిరిగద్దె ఉపేందర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్, సోషల్ మీడియా నాయకులు దూదిమెట్ల వెంకట్, షేక్ ఖాదర్ బాబు, షేక్ కళామీ, బానోత్ దేవల, బానోత్ సూర్య, భూక్య శంకర్, దాసరి భద్రయ్య, షేక్ ఖాదర్ బాబు, భూక్య వెంకట్రాం, భూక్య శౌరి భాయ్, భూక్య విజయ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా


**రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి :**
మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు శనివారం తిరుమలాయపాలెం పర్యటనలు భాగంగా జల్లేపల్లి లో ఆగి కార్యకర్తలకు భరోసా ఇచ్చి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, ప్రతి ఒక్క కార్యకర్తని భుజం తట్టి పలకరించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కృష్ణవేణి దంపతులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్చాన్నిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కృష్ణవేణి చిప్పరపల్లి రమేష్, తురక వేణు, దడిదల యుగేందర్, చిప్పరపల్లి వెంకన్న, తేజవత్ ఉపేందర్, మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న, తురక రాజేష్, చిపరపెల్లి అలివేలు, గాదరి శైలజ, గాదరి లత, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉండాలి

**నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరం లోని ఖానాపురం హవేలి, యుపీహెచ్ కాలనీలో కొలువైన స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వ రస్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరైన బీ.ఆర్.యస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతాంగం, అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమం లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర మేయర్ నీరజ, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణ ,సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, ఆలయ పాలకవర్గ చైర్మన్ బొల్లి కొమరయ్య గారు సహా తదితరులు ఉన్నారు.

## నేరడ గ్రామ ప్రజల తాగునీటి కోసం బోర్ మంజూరు

**చింతకాని. ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి**



మండలం పరిధిలో నేరడ గ్రామంలో తాగునీటి సమస్యతో గత నెల రోజుల నుంచి తాగునీటి కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి దృష్టికి వెళ్లడంతో తక్షణమే గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ఉండాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో గ్రామ పంచాయతీ 2,50,000తో బోరు మంజూరు చేయడం జరిగినది ఈ రోజు బోర్ వేయించడం జరుగుతుంది గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు మంకెన నాగేశ్వరరావు దమ్మాలపాటి వెంకయ్య మేడ భాస్కర్ కనకపుడి రాములు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ టిక్కెట్టు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ఇవ్వాలి

**-డాక్టర్ పిడమర్తి రవి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్**

**ఖమ్మం ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి**



ఖమ్మం పార్లమెంట్ టిక్కెట్టు ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కి ఇవ్వాలని తెలంగాణ ఉద్యమ కారులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి కాంగ్రెస్ పార్టీ నీ కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఖమ్మం జిల్లాలోనే కాకుండ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఆర్థికంగా సహకారాలు అందించడమే కాకుండ కాంగ్రెస్ కార్యకర్తలకు ఏలాంటి ఆపదలొచ్చిన అన్నివిధాలుగా ఆదుకొనే కుటుంబానికే ఖమ్మం పార్లమెంట్ టిక్కెట్టు ను కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు.అలా కానిపక్షంలో పొంగులేటి కుటుంబానికే చెందిన ఆర్ సురేందర్ రెడ్డి కుమారుడు రఘురామ రెడ్డి కి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని కాంగ్రెస్ నేత వక్కల గడ్డ సోమ చంద్ర శేఖర్ కాంగ్రెస్ పార్టీ నీ కోరారు, కానీ ఇతర జిల్లాలకు సంబంధించిన వారికీ టికెట్టు ఇవ్వద్దని ఖమ్మం జిల్లా వారికే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు కేటాయించాలని వారు తెలిపారు.

# నష్టపోయాం-ఆదుకోండి

**మొక్కజొన్న రైతుల రోదన**

ప్రజాజ్యోతి,ఏన్కూరు ఏప్రిల్ 13:



ఓ విత్తన కంపెనీ డీలర్ మాయ మాటలు నమ్మి మొక్కజొన్న సాగు చేసి నష్టపోయిన తమను ఆదుకోవాలని పలువురు రైతులు అధికారులను వేడుకొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కాలినీ నాచారం గ్రామానికి చెందిన యోహాను, వీరన్న ,నరసింహారావు తదితర రైతులు మొక్కజొన్న సాగు చేశారు.ఓ విత్తన కంపెనీ డీలర్ హనుమంతరావు వీరికి నకిలీ మొక్కజొన్న విత్తనాలను అంటగట్టాడు. మొక్కజొన్న సాగులో అధిక దిగుబడులు వస్తాయని రకరకాల మాయమాటలు చెప్పాడు. ఆయన మాయమాటలను నమ్మిన రైతులు మొక్కజొన్న సాగు చేశారు. 70 రోజులు అవుతున్నప్పటికీ ఎదుగుదల లేకుండాపోయింది. ఈ విషయాన్ని డీలర్ హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లారు, సమాధానం చెప్పకపోగా ఇష్టం వచ్చినట్లు తిట్టాడని రైతులు ఆరోపించారు. నకిలీ విత్తనాలను అంటగట్టి నష్టపరిచాడని వాపోయారు. విషయాన్ని వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. పంట నష్టపోయిన తమను ఆదుకోవాలని, న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## మట్టి రోడ్డు, కాదు కాదు... సిసి రోడ్డే

ప్రజాజ్యోతి-ఏన్కూరు ఏప్రిల్ 13:



ఏనుకూరు మండలం రాయమా దారం గ్రామంలో సిసి రోడ్డు పరిస్థితి ఇది. సుమారు రెండు నెలల క్రితం 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మించారు. రోడ్డు క్యూరింగ్ కోసం మట్టి కట్టలు కట్టారు, క్యూరింగ్ చేయించారు. అయితే సుమారు రెండు నెలలు అవుతున్నప్పటికి ఆ మట్టిని తొలగించకపోవడంతో గ్రామ స్తులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.పైగా సిసి రోడ్డుకు ఇరువైపులా మొరం పోయాక పోవటంతో అది ప్రమాదకరంగా మారింది.ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విజయవాడ రైలు నేటి నుండి ప్రారంభం

**కారేపల్లి, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:** భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) నుండి కారేపల్లి మండలంలోని చీమలపాడు, గాంధీపురం, వయా కారేపల్లి ద్వారా విజయవాడ వెళ్ళు రైలును ఆదివారం పునః ప్రారంభించినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. కరోనాకు ముందు కరోనా అనంతరం కొంతకాలం పాటు నిలిపివేసిన ఈ రైలును పునః ప్రారంభి ంచామని, అన్ని వర్గాల ప్రయాణికులు ప్రయాణికులు ఈ సౌక ర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు కోరారు.

### నేటి సన్నాహక సమావేశానికి తరలిరండి : తలారి చంద్రప్రకాష్

**కారేపల్లి, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో



ఆదివారం వైరా క్యాంపు కార్యాలయంలో జరిగే కార్యకర్తల సన్నాహక సమావేశానికి భారీగా తరలిరావాలని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు ఎన్నికలకు సంబంధించిన సన్నాహక, దిశా నిర్దేశన సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకల్లా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉండేవిధంగా కార్యకర్తలు బయలుదేరాలని పేర్కొన్నారు.

# మినుము పంటను తగలబెట్టాడని బాధితుడు ఫిర్యాదు

**కారేపల్లి, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి**

కష్టపడి పండించిన పంటను ఒక వ్యక్తి అన్యాయంగా తగలబెట్టాడని ఆవేదన వ్యక్తం చేస్తూ సదర వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటన శనివారం సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండల పరిధిలోని సూర్య తండా కు చెందిన బాధిత రైతు చాందావత్ లక్ష్మణ్ కథనం ప్రకారం నా పెద్ద కుమారుడు రవి పేరుతో పేరెపల్లి రెవిన్యూ పరిధిలో 99 బై 95ఈ ఉ 4 సర్వే నెంబర్ లో రెండు ఎకరాల వ్యవసాయ భూమి పట్టా కలదన్నారు. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుం టూ జీవిస్తున్నామని ఈ సంవత్సరం జొన్న, మినుము, పెసర సాగు చేసామన్నారు. ఇటీవలే జొన్న కంకులు కోశామని తెలిపారు. అయితే మా గ్రామానికి చెందిన భూక్య విజయ్ అనే వ్యక్తి వీఆర్వో గా పనిచేస్తూ ఉన్న క్రమంలో తన పేరు మీద మా భూమిని రికార్డులలో రాయించుకున్నట్లు ఆరోపించారు. కాగా ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో



విజయ్ బావ గుగులోతు రమేష్ పండిన మినుము పంటను తగలబెట్టినట్టు తెలిసిందని, పంట మొత్తం కాలిపోవడంతో సుమారు 60 వేల రూపాయలు నష్టం వాటిలినట్లు తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరిపి దీనికి బాధ్యులైన విజయ్, రమేష్ లపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు.

# గోపా సంఘం అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క గౌడ్ సంఘీలు కృషి చేయాలి

**రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ గౌడ్**

**గోపా పేద గౌడ విద్యార్థులకు , మెరిట్ గౌడ బిడ్డల కోసం సహాయ సహకారాలు అందించాలి**





**ఖమ్మం ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి**

ఖమ్మం నగరంలో ఓ ప్రైవేట్ హోల్లో గోపా సంఘం ఖమ్మం కార్యవర్గ సమావేశంలో గోపా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు . వివిధ రంగాలలో ఉన్నత పదవిలో ఉన్న గోపా సంఘం సభ్యులు గోపా సంఘం సభ్యత్వం తీసుకుని సంఘానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు . జిల్లాలో , మండలాల్లో , గ్రామంలో గోపా సంఘాన్ని మరింతగా విస్తరింప చేయడానికి తమ వంతుగా కృషి చేయాలని, పేద గౌడ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు . గీత కార్మికులకు వృత్తిపరంగా మరియు రాజకీయంగా , విద్యా , వైద్య మరియు ఆర్థికంగా , సామాజికంగా ఎదగడానికి ప్రతి ఒక్క గౌడ సంగీయులు కలిసికట్టుగా ఉండి సంఘం తోడ్పాటుకు మరియు బలోపేతం చేయాలని అన్నారు . గోపా సభ్యులు యొక్క అభ్యున్నతకు కృషి చేయడానికి ముందుకు వచ్చామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ , గోపా ఉపాధ్యక్షులు , డాక్టర్ గోపగాని సురేందర్ గౌడ్ , తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్ , తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరసా రమేష్ గౌడ్ , ఖమ్మం గోపా సంఘం సభ్యులు డాక్టర్ నారగాని రాంప్రసాద్ గౌడ్ , మధు గౌడ్ , యాదగిరి గౌడ్ , సుధగాని గోపిగౌడ్ , నరాటి సతీష్ గౌడ్ , మద్దెల మహేష్ గౌడ్ , వీరబాబు గౌడ్ , లింగాల రామమూర్తి గౌడ్ తదితరులు పాల్గొని గోపా పేద గౌడ విద్యార్థులకు , మెరిట్ గౌడ బిడ్డల కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# నలంద స్కూల్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి**

ఖమ్మం నగరంలోని యుపీహెచ్ కాలనీలో ఉన్న నలంద స్కూల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సందర్శించారు. మంత్రి తుమ్మలకు స్కూల్ కరస్పాండెంట్ కుదరవు సూరిబాబు-ఉషా మాధురి, దంపతులు, కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తన గెలుపులో తన వంతు పాత్ర పోషించినందుకు సూరిబాబును అభినందించారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారని ఆకాంక్షించారు. అనంతరంనలంద స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార విందులో అల్పాహారం సేవించారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట ఫేమా కన్వీనర్, ప్రముఖ విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పాఠశాల యాజమాన్య సభ్యులు అశోక్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

